# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 04 సెప్టెంబర్ 2023


## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి పలువురికి గాయాలు



చాపాడు సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మైదుకూరు ప్రధాన రహదారి అల్లాడుపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. మైదుకూరు నుండి ప్రొద్దుటూరు వైపు ప్యాసింజర్ ఆటో ప్రయాణి కులను తీసుకొని వెళుతుండగా వెనుక వైపు నుండి అతివేగంగా మారుతి సుజుకి స్విఫ్ట్ ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పల్లవోలు గ్రామానికి చెందిన బాలాయపల్లె సుబ్బరాయుడు ఆటో డ్రైవర్ పీటర్, అమృత నగర్‌కు చెందిన బషీరుణ్, మొహిదీన్, వెలవలి గ్రామానికి చెందిన మహబూబ్ బిలకు గాయాల వడంతో 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పల్లవోలు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు మృతి చెందారు. జరిగిన సంఘ టనపై చాపాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బేడ, బుడగ జంగం వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వినతి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



బేడ బుడగ జంగం వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాల్సిందిగా ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్ బాషాను బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నేత, వైసీపీ యువ జన జిల్లా కార్యదర్శి పస్తం అంజి కోరారు. ఈ మేరకు ఆదివారం కడప నగరం 48వ డివిజన్‌లో బుడగ జంగం కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కలిసి వినతిపత్రం అందించారు. బేడ బుడగ జంగం వారికి ఈ సమస్య ఎన్నో రోజులుగా ఉందని మంత్రి అంజాద్ బాషా అన్నారు. సమస్యలు పరిష్కారానికి ప్రయత్నిస్తామని ఈ విషయంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, కడప మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య, అబ్జల్‌ఖాన్, డైరెక్టర్ టీపీ వెంకట సుబ్బమ్మ, బుడగ జంగం నాయకులు వెంకటయ్య, లక్ష్మయ్య, రాముడు, శ్రీను, ఆంజనేయులు, సి.వెంకటయ్య, ఇద్దమ్మ, శంకర్ పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన పార్టీ నేతలు



బద్వేలు అర్బన్ సెప్టెంబర్ 3, ప్రభాతార్త

బద్వేల్ పట్టణంలోని విజయమ్మ కళ్యాణ మండపంలో జరిగిన శ్రీ ఓరుగంటి సీతారామశాస్త్రి కుమార్తె వేడుకలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఎమ్మెల్సీ డి,సీ గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురు మోహన్, ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామి రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, జడ్పిటిసి వంకెల పోలిరెడ్డితో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికినారు, అనంతరం ఎన్జీవో కాలనీలోని ఓ ప్రైవేట్ అతిథి గృహంలో బసచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి పలువురిని పేరు పేరున పలకరించారు, అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడుతుందని ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు, వైయస్సార్సీపి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలకు నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు అనంతరం పార్టీ నాయకులతో వారు చర్చించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి వంకెల పెద్ద పోలిరెడ్డి భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, దుద్దుకూరు సత్యనారాయణ, సింగసాని శివయ్య, గాజుల పల్లె కేశవరెడ్డి, గానుగపెంట రమేష్ బాబు, వాకమల్ల నారాయణరెడ్డి, బంగారు శ్రీను, పంగా చెన్న కృష్ణారెడ్డి పుత్త శ్రీరాముల తో పాటు పలువురు వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి

## వ్యవసాయ సంబంధిత పనిముట్ల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

రైతుసంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండలం పాలెం గొల్ల పల్లె లో జరిగిన ప్రధానమంత్రి యోజన డబ్ల్యూ డిసిపిఎం కెఎస్ వై 2.0 జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఉత్పాదక పెంపుదల నిధులతో మంజూరైన లక్కిరెడ్డిపల్లె మండలంలోని పాలెం గొల్లపల్లె వాటర్ షెడ్ ప్రాజెక్ట్ పరిధిలోని రైతులకు వ్యవసాయ సంబంధిత పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.పాలెం గొల్లపల్లెలో వాటర్ షెడ్ పరిధిలో రూ.1,27,800 వ్యయంతో సబ్ మెర్సిబుల్ పంపు సెట్‌ను శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ రైతులకు ఉపయోగపడే స్ప్రేయర్లు, పివిసి పైపులు, ఆయిల్ ఇంజన్లు, తార్పాలిన్ పట్టలు, గడ్డి కత్తరించే చాప్ కట్టర్లు పరికరాలును వాటర్ షెడ్ ద్వారా అందిస్తున్నారన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు సమయాన్ని ఆదా చేస్తూ సకాలంలో వ్యవసాయ పనులను పూర్తి చేయుటకు దోహదం చేస్తాయన్నారు.వ్యవసాయ సాగు ఖర్చులను తగ్గించుటలో సహాయ పడతాయన్నారు.పంటల దిగుబడి ఉత్పాదకతను పెంచుతూ వ్యవసాయ పనుల సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు.వ్యవసాయ కూలీల శరీరక శ్రమను, కూలీల కొరత మరియు ఖర్చులను తగ్గించుటకు తోడ్పడతాయన్నారు. వాటర్ షెడ్ ప్రాజెక్ట్ ల పరిధిలోని ఎస్ సి,ఎస్ టి రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసి,బిసి రైతులకు 80శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలును అందిస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలోని లక్కిరెడ్డిపల్లె మండలం పాలెంగొల్లపల్లె వాటర్ షెడ్ పరిధిలోని 160 మంది రైతులుకు రూ.28 లక్షలు విలువగల వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయన్నారు. నియోజక వర్గంలోని పలు గ్రామాలను వాటర్ షెడ్ పరిధిలోకి చేర్చాలని డ్వామా పిడి మద్దిలేటి, వాటర్ షెడ్



ఏపిడి లక్ష్మి నరసయ్యల, పిఓ అశోక్ రెడ్డిలకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. వాటర్‌షెడ్ ద్వారా అందిస్తున్న పథకాలును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, మాజీ ఎంపిపి అంపా బత్తిన రెడ్డెయ్య, సర్పంచ్ వెంకట రమణ, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య యాదవ్, ఎంపిటిసి కోదండ శ్రీలత శంకర్ నాయుడు,మాజీ సర్పంచ్ వెంకటాద్రి నాయుడు , కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, వాటర్ షెడ్ సిబ్బంది , వాటర్ షెడ్ కమిటీల చైర్మన్లు నాగముని,సుబ్బరాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నానదిలో చిక్కుకున్న

# నలుగురు యువకులను కాపాడిన రెస్క్యూ సిబ్బంది





కడప క్రైం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

- నదిలో ఒక్కసారిగా పెరిగిన వరద ఉధృతి
- నది మధ్యలో చిక్కుకొని సెల్‌ఫోన్ లైట్లు వేస్తూ కాపాడాలని ఆర్తనాదాలు
- సుమారు 5 గంటల పాటు శ్రమించి కాపాడిన ఫైర్, పోలీసు సిబ్బంది

మండల కేంద్రమైన చెన్నూరు పెన్నానది వరద ఉధృతిలో ఆదివారం 8 మంది యువకులు చిక్కుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సరదాగా ఉదయం నది అవతల ఒడ్డు ప్రాంతానికి చెన్నూరు కొత్త గాంధీ నగర్‌కు చెందిన వెంకట సుబ్బయ్య, పెద్దోడు, రాజు, శేఖర్, సుబ్బరాయుడు, శీను, రమణ, రాజేష్ అనే 8 మంది వెళ్లారు. అక్కడ జూదమాడుతూ సరదాగా కాలక్షేపం చేశారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో పెన్నానదిలో వరద ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో వారి ఆ నీటిలో చిక్కుకున్నారు. వారిలో సుబ్బరాయుడు, శీను, రమణ, రాజేష్‌లను సమాచారం తెలుసుకున్న కడప అగ్నిమాపక సిబ్బంది చెన్నూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి, మైదుకూరు పోలీసులు వారిని రక్షించేందుకు తమ శాయశక్తులా ప్రయత్నించి 8 మందిలో నలుగురిని తాళ్ల సాయంతో సురక్షిత ప్రాంతానికి తరలించారు. అయితే నది మధ్య భాగంలో చిక్కుకున్న వెంకట సుబ్బయ్య, పెద్దోడు, రాజు, శేఖర్ తమ వద్ద ఉన్న సెల్‌ఫోన్ల లైట్లు వేసి తమ ప్రాణాలు కాపాడాలని ఆర్తనాదాలు చేశారు. కడప ఫైర్ సిబ్బందికి చెందిన జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి తమ సిబ్బందితో సుమారు 5 గంటల పాటు శ్రమించి రిస్క్యూ ఆపరేషన్ సక్సెస్ చేశారు. ఎట్టకేలకు 9 గంటల ప్రాంతంలో మధ్యలో చిక్కుకున్న నలుగురిని సురక్షిత ప్రాంతానికి తరలించడంతో రిస్క్యూ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. దీంతో చెన్నూరు కొత్త గాంధీనగర్ గ్రామస్థులు, వారి బంధువులు, ఇటు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అయితే నదిలో చిక్కుకున్నారన్న సమాచారం తెలియడంతో స్థానిక ఎస్సై శ్రీనివాసులురెడ్డి జిల్లా అధికారులకు, అగ్నిమాపక, మైదుకూరు సీఐ శ్రీనాథ్‌రెడ్డి, వారి సిబ్బందితో పాటు కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, ఖాజీపేట ఇన్‌ఛార్జి ఎస్సై గణమతిరెడ్డి, చెన్నూరు తహసీల్దార్ అలీఖాన్, జిల్లా అగ్నిమాపక సహాయాధికారి బసివిరెడ్డిల సంయుక్త రిస్క్యూ ఆపరేషన్‌లో ఒకరికొకరు సహకారం అందించుకుంటూ చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడడంలో శాయశక్తులా కృషి చేశారు. పెన్నానదిలో చిక్కుకున్న వారిని రక్షించడంలో శ్రమించిన ఆర్డీవో, మైదుకూరు సీఐ, ఖాజీపేట, చెన్నూరు ఎస్సైలు, తహసీల్దారు, వారి సిబ్బం దిని జిల్లా ఎస్పీ అన్బురాజన్, ఇతర అధికారులు అభినందించారు. అంతేకాకుండా తమ కుటుంబాలకు చెందిన వారిని కాపాడిన అందరి అధికారులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపాయి.





రెస్క్యూ టీం కాపాడిన నలుగురు యువకులు

# అభివృద్ధికి ఆమడదూరంలో గ్రామ పంచాయతీలు

## నిధుల కోసం ఎదురుచూస్తున్న సర్పంచులు

రాయచోటి సెప్టెంబర్ 3,ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో గ్రామపంచాయతీలు అభివృద్ధికి ఆమడ ఆమడ దూరంలో ఉన్నాయి. సర్పంచులు నిధులు కోసం ఎదురుచూస్తున్నారు అయితే వికేంద్రీకృత పంచాయతీ రాజ్ పాలనలో అనివార్యపు ఆర్థిక వికేంద్రీకరణ నడుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి కారణంగా 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి విఘాతం ఏర్పడింది. కేంద్రం విడుదల చేసిన కోట్లాది రూపాయల నిధులను చెప్పా పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి మళ్లించడంతో గ్రామపంచాయతీలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. చేతిలో చిల్లి గవ్వలేక పంచాయతీ నిర్వహణ వీలుకాక సర్పంచులు విలవిలలాడుతున్నారు. 2021లో గ్రామ పంచాయితీలలో కొలువుదీరిన ప్రజా ప్రతినిధులు జనానికి ముఖం చూపించలేక తప్పించుకు తిరుగుతున్నారు ఈ విషయంలో అధికార పార్టీకి చెందిన వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంది అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయిన పల్లెల్లో జరగాల్సిన అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు కనీసం పారిశుద్ధ్య నిర్వహణకు కూడా డబ్బులు లేక గ్రామపంచాయతీలు అల్లాడిపోతున్నాయి రాష్ట్రమంతా తమ పార్టీ ఏలుబడిలో ఉన్నా పంచాయతీలలో కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితి దాపురించడాన్ని అధికార పార్టీ వారు జీర్ణించుకోలేకపోతున్నారు నిధులు రాబట్టడం కోసం రాష్ట్రంలో సర్పంచుల సంఘం నిర్వహిస్తున్న ఉద్యమంలో అధికార పార్టీకి చెందిన వారు కూడా ప్రత్యక్షంగానూ భాగస్వాములమవుతున్నా రంటే గ్రామాల్లో వారు అనుభవిస్తున్న వేదన అర్థమవుతుంది రాష్ట్రంలోని 21843 గ్రామ పంచాయతీలకు 2019 -20 సంవత్సరానికి రూ. 2118 కోట్లు, 2020 -21వ సంవత్సరానికి రూ 1837 కోట్లు, 2021- 22 సంవత్సరానికి రూ 1917 కోట్లు విడుదలయ్యాయి. ఆ మొత్తం నిధుల్ని అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వాడేసిందని సర్పంచ్ లు ఎప్పటి నుంచో చెబుతూ వస్తున్నారు. దీనివల్ల పంచాయితీలు బ్లాక్ లిస్ట్‌లో పడ్డాయి ఈ నిర్వాహకానికి తోడు ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి ఐదు వ ఆర్థిక సంఘం నియామకం జరగక 2023లో రావాల్సిన 2010 కోట్లు కూడా నిలిచిపోవడానికి కారణం. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం అని సర్పంచుల వాదన. ఇది మాత్రమే కాకుండా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు కూడా తాజాగా తమ ఖాతాలనుంచి గల్లంతయాయని సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామాల్లో వీధిలైట్లు, తాగునీటి మోటార్లకు అయ్యే విద్యుత్ బిల్లులను కూడా మాట మాత్రం చెప్పకుండా ప్రభుత్వం వసూలు చేసింది. దీనికి తోడు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులు గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు కూడా పంచాయతీలే భరించాల్సి ఉండడంతో సమస్య నుంచి బయటపడడం కోసం సర్పంచులు మల్లాగుల్లా లు పడుతున్నారు ప్రభుత్వ నుంచి రావాల్సిన నిధులు విడుదలయితేనే ఇవన్నీ సాధ్యమవుతాయి ఈ సమస్యలన్నీ దృష్టిలో ఉంచుకొని





నిధుల కోసం సర్పంచులు మొదట కేంద్రం తలుపులు తట్టారు. స్పందన లేకపోవడంతో న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు ఇక చివరగా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు తమ ఖాతాల్లో ఉండాల్సిన కోట్లాది రూపాయల నిధులు మాయమయ్యాయని వినూత్న రీతిలో అన్ని జిల్లాల్లో పోలీసులకు ఫిర్యాదులు చేశారు ఇది ప్రభుత్వంపై సర్పంచులకు ఉన్న వ్యతిరేకతకు రాష్ట్రంలోని పంచాయతీల దీనస్థితికి అద్దం పడుతుంది. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తప్పకుండా తీసుకొస్తామని తన ప్రమాణ స్వీకారం రోజున మాటిచ్చిన ముఖ్యమంత్రి 2019 అక్టోబర్ న రాష్ట్రంలో 9480 గ్రామ వార్డు సచివాలయం ఏర్పాటు చేశారు ఈ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధిక శాతం నిధులు కేటాయించాల్సింది పోయి అక్కడ నిధులను దారి మళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేయడం సమర్థనియం కాదు పల్లెటూరు అస్తవ్యస్తంగా తయారవుతుంటే నాయకుల్ని ఓట్లేసి గెలిపించిన వారిలో అధిక శాతం ప్రజలు దుర్గంధముతో సహజీవనం సాగిస్తూ కూడా సమన్వయంతో ఉన్నారని అనుకోవడం పొరపాటు. కోట్లాది రూపాయల వ్యయంతో సచివాలయాలు ఆర్బికేలు వెల్నెస్ సెంటర్లు నిర్మించి వాటిని రంగులతో ముస్తాబు చేస్తున్న ప్రజాప్రతినిధులు పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రజల్ని అపరిశుభ్రత వాతావరణంలో వదిలివేయడం ఏరకంగా గ్రామ స్వరాజ్యం అవుతుందో సమాధానం చెప్పాలి గ్రామ సచివా లయ వ్యవస్థకు ప్రాణం పోయడం ఆశించదగినదే కానీ గ్రామపంచాయతీల గొంతు నొక్కడం అన్యాయమే అవుతుంది అని సర్పంచులు వాపోతున్నారు ఇకనైనా గ్రామ సేవల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల నిధులను వారికి కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# కడప జిల్లాను ముంచెత్తిన వర్షం



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త

- కొండాపురంలో 16 సెం.మి. వర్షం
- ఇసుకవంకవాగులో చిక్కుకున్న బస్సు - రక్షించిన పోలీసులు
- చెన్నూరు బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహంలో చిక్కుకున్న ఆరుగురు యువకులు
- రాజుపాళెం - చాగమర్రి మధ్య నిలిచిన రాకపోకలు
- ఖరీఫ్ వర్షాధార పంటలకు వర్షంతో ఉపశమనం

తీవ్ర వర్షాభావ పరిస్థితులతో విలవిలలాడుతున్న ఉమ్మడి కడపజిల్లాను వర్షం ముంచెత్తింది. 65 మండలాల్లో వర్షం కురిసింది. 8 మండలాల్లో 10 సెం.మి పైబడి వర్షం నమోదు అయ్యింది. పెద్దముడియంలో అత్యధికంగా 15.9 సెం.మి. వర్షపాతం నమోదు అయ్యింది. భారీ వర్షంతో పెద్దముడియం మండలంలోని ఇసుకవంక వాగు పొంగి ప్రవహించడంతో కర్నూలు నుంచి కడపకు వస్తున్న బస్సు చిక్కుకుంది. జమ్మలమడుగు రూరల్ సిఐ సదాశివయ్య సంఘటన స్థలానికి చేరుకుని బస్సులో ప్రయాణిస్తున్న 13 మందిని పోలీసులతో కలిసి ఒడ్డుకు చేర్చారు. చెన్నూరు వద్ద పెన్నానది వరద ప్రవాహంలో ఆరుగురు యువకులు చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్పి అన్బురాజన్ ఆదేశాలతో ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు, పోలీసులు రంగప్రవేశం చేశారు. రాజుపాళెం, చాగలమర్రి మధ్య రాకపోకలు స్తంభించాయి. జిల్లా కేంద్రమైన కడపను వరుణుడు ముంచెత్తారు. ఈ ఖరీఫ్ సీజన్‌లోనే అత్యధికంగా కడపలో 11.3 సెం.మి వర్షపాతం నమోదు అయ్యింది. అత్యధికంగా కొండాపురం 15.9 సెం.మి వర్షపాతం, పెద్దముడియంలో 15.4 సెం.మీ వర్షం కురిసింది. అలాగే వల్లూరులో 102, చెన్నూరులో 128, బి.మఠం 102, మైలవరం 105, దువ్వూరు 101, వేంపల్లె 90.6, చాపాడు 92.2, జమ్మలమడుగు 90.4, మైదుకూరు 90.4, బద్వేల్ 77.4, కాశినాయన 70.4, కమలాపురం 52.6, చెన్నూరు 128.6, సికె దిన్నె 59.6, పెండ్లిమర్రి 126.4, ఖాజీపేట 76.6, ఒంటిమిట్ట 16.8, సిద్దవటం 15.2, కలసపాడు 60.8, పోరుమామిళ్ల 85.2, బి.కోడూరు 55.6, గోపవరం 61.8, అట్లూరు 38, రాజుపాళెం 64.2, ప్రొద్దుటూరు 55.2, ముద్దనూరు 81.4, ఎర్రగుంట్ల 59.2, పులివెందుల 49.8, సింహాద్రిపురం 60.4, లింగాల 79.2, వేముల 49.4, తొండూరు 47.4, వీరపునాయునిపల్లె 45.6, చక్రాయపేట 47.2 మి.మీ మవర్షపాతం నమోదు అయ్యింది. జిల్లా సగటు వర్షపాతం 75.2గా నమోదు అయ్యింది. ఇక అన్నమయ్య జిల్లాలో గాలివీడు 60.4, చిన్నమండెం 56.4, సంబేపల్లె 60.4, టి.సుండుపల్లె 29, రాయచోటి 67.4, లక్కిరెడ్డిపల్లె 36.4, రామాపురం 32.4, వీరబల్లె 43.2, చిట్వేలి 66.2, రాజంపేట 12.8, పుల్లంపేట 35, ఓబులవారిపల్లె 29.4, కోడూరు 36, తంబళ్లపల్లె 47.4, పెద్దమండ్యం 28.6, గుర్రంకొండం 43, కలకడ 40.4, కంభంవారిపల్లె 53.8, పీలేరు 64.4, కురబలకోట 20, కలికిరి 15.2, మదనపల్లె 27.2, నిమ్మనపల్లె 15.4 వర్షపాతం నమోదు అయ్యింది. అన్నమయ్య జిల్లా సగటు వర్షపాతం 32.68గా నమోదు అయ్యింది.

# జార్జియాలో రాయచోటి మెడిసిన్ విద్యార్థి గుండెపోటుతో మృతి

రాయచోటి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

- చేతికి అంది వచ్చిన కొడుకు అనంతలోకానికి
- శోకసముద్రంలో కుటుంబ సభ్యులు

రాయచోటి పట్టణానికి చెందిన రావూరి గిరీష్ 2017 లో జార్జియాలో మెడిసిన్ చదివెందుకు వెళ్ళారు. మెడిసిన్ పూర్తి చేసుకొని ఈనెల 20వ తారీఖున ఇంటికి రావడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు అయితే శనివారం రాత్రి రూమ్‌లో ఉండగా ఆకస్మికంగా ఛాతిలో నొప్పి మొదలై అక్కడకక్కడే మృతి చెందినట్లు సమాచారం. చేతికి అందించిన కుమారుడు ఇక తమ కష్టాలు తీరుస్తాడని భావించిన తల్లిదండ్రులకు చేదు అనుభవం ఎదురైంది దీంతో కన్నీరు పర్యాయంత్ర మయ్యారు. మృతదేహాన్ని స్వదేశానికి తెప్పించాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,ఎంపి మిథున రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలను తల్లిదండ్రులు ,వారి కుటుంబ సభ్యులు. కోరారు .గిరీష్ ఉన్నత చదువుకై వున్న ఆస్తులు అమ్మి ఎంబిబీస్ చదువుకొని ఉన్నతంగా ఉండాలని 2017జార్జియా వెళ్ళారు.కోర్సు పూర్తి చేసుకొని ఈ నెల 20వ తేదీ ఇంటికి వస్తారని ఎదురు చూసిన తల్లిదండ్రులకు పిడుగు లాంటి వార్త అందడం జీర్ణించు కోలేకపోతున్నారు.వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వుండగా గిరీష్ పెద్ద కుమారుడు మెడిసిన్ కోసం జార్జియా వెళ్ళారు.రాయచోటి పట్టణంలో ఉన్న రెండు ఇండ్లు, భూమి అమ్మి సుమారు రూ.1.50 కోటి ఖర్చు చేశారు. ఈ మరణవార్త తెలియడంతో వారు వారి బంధువుల రోదనలు మిన్నంటాయి..గిరీష్ తల్లి లక్ష్మీదేవి ,తండ్రి శ్రీనివాసులు సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం పెద్దజంగం పల్లెకు చెందిన వారు కాగా వీరు సుమారు ముప్పై ఏళ్ల క్రితమే రాయచోటి పట్టణంలో ఉంటూ పిల్లలను మంచి ఉన్నత చదువులు చదివించారు .





## గణిత శాస్త్రంలో పీహెచ్‌డి ప్రధానం

కడప,సెప్టెంబరు 3 ప్రభాతవార్తః



కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ (గణిత) విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న జి. శ్రీధర్ కు రాయలసీమ విశ్వవిద్యాలయం (కర్నూలు) వారు పీహెచ్‌డీ డిగ్రీని ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచా ర్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ జి శ్రీధర్ కే ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో గణిత విభాగంలో రిటైర్ అయిన విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి. రామ్ భూపాల్ రెడ్డి పర్యవేక్షనలో "హైడ్రో మాగ్నెటిక్ ఫ్రీ కన్వెక్షన్ ప్రవాహాలపై వేడి, సామూహిక బదిలీ ప్రభావాలు" అనే అంశంపై పరిశోధన చేయడం వలన రాయలసీమ విశ్వ విద్యాలయం, (కర్నూలు) పీహెచ్‌డీ పట్టాను ప్రధానం చేశారు. జి శ్రీధర్ గారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్, లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పి హెచ్ డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల కరస్పాండెంట్, సెక్రటేటరి కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, హ్యూమానిటీస్ సైన్సెస్ విభాగాధి పతులు డాక్టర్ ఐ. శ్రీవాణి, సహచర కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పీ హెచ్ డీ పొందిన వారిని అభినందించారు.

## ప్రజల ఆరోగ్య జీవన విధానంలో మానసిక నిపుణుల పాత్ర కీలకం

వైవీయూ సైకాలజీ కార్యశాలలో సైక్రియాటిస్ట్ డా॥ రామసుబ్బారెడ్డి



వైవీయూ సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యకర జీవన విధానంలో మానసిక నిపుణులు క్రియాశీలక మైన పాత్రను పోషించాలని విజయవాడ ప్రముఖ సైక్రియాటిస్ట్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి అన్నారు. వైవియు మనోవిజ్ఞాన శాఖ, అడ్వాన్స్డ్ సైకలాజికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎపీఏఐ) కలసి "ఆత్మహత్యల నివారణలో మానసిక నిపుణులు" అనే అంశంపై కార్యశాల, శిక్షణ రెండోరోజు కొనసాగింది. కార్యశాల కన్వీనర్ మనోవిజ్ఞాన శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా.కె. లలిత, కో కన్వీనర్ డాక్టర్ వి.లాజర్ అధ్యక్షత వహించగా విజయవాడ ప్రముఖ సైక్రియాటిస్ట్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఆన్‌లైన్లో మాట్లాడుతూ మానసిక వ్యాధులు ఉన్న వారు ఆత్మహత్యల వైపు వెళ్లడం లేదన్నారు. ఆరోగ్యకరంగా చలాకీగా ఉన్న వ్యక్తులే క్షణికావేశంలో ఆత్మహత్య నిర్ణయాన్ని తీసుకొని తను చాలిస్తు న్నారని ఇలాంటివారిని మార్చగలిగేలా మనం వ్యవహరించాలన్నారు. పిల్లలను జీవితంలో ఎదురయ్యే ఎత్తు పల్లాలను సమానంగా స్వీకరించేలా తల్లిదండ్రులు అలవాటు చేయాలన్నారు. పిల్లలకి ఇష్టమైన రంగాన్ని గుర్తించి అందులోనే రాణించేలా తర్ఫీదు ఇవ్వాలని, మన ఆకాంక్షలను వారిపై రుద్దకూడదన్నారు. విజయవాడ క్లినికల్ సైకాలజిస్ట్ ఝాన్సీరాణి మాట్లాడుతూ మానసిక వ్యాధితో వచ్చే రోగులతో వ్యవహరించాలో అవగాహన కల్పించారు. క్లినికల్ సైకాలజిస్ట్ శివగంగా మాట్లాడుతూ పిల్లల ప్రవర్తనలు, మానసిక సమస్యలు, కే స్టడీ, వైద్యంలో వినియోగించాల్సిన పరికరాలు గురించి విశ్లేషించారు. సమగ్ర శిక్ష అభియాన్ పిఓఏ ప్రభాకర్‌రెడ్డి జీవన విధానము ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం రెండురోజుల శిక్షణలో పాల్గొన్న మానసిక నిపుణులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. శిక్షణ అర్థవంతంగా ముగిసిందని కన్వీనర్లు డాక్టర్ లలిత, డాక్టర్ లాజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మానసిక నిపుణులు, వైవీయూ, సైకాలజీ అధ్యాపకులు డాక్టర్ బి రవీంద్ర, డాక్టర్ ఎం లక్ష్మీనరసింహ, డాక్టర్ అశ్వర్థ రెడ్డి, విద్యార్థులు పరిశోధకులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా పాలగిరి మౌల

రాయచోటి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా నూర్‌భాషా ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షుడిగా పాలగిరి మౌలను రాష్ట్ర అధ్య క్షుడు ఎస్ఎస్ బాజీ నియమించారు ఈ సందర్భంగా ఆదివారం నూర్‌భాషా మాట్లాడుతూ ముస్లిం సంక్షేమ సంఘం ద్వారా సమస్యలు పరిష్కరించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిధున్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని నూర్ భాషా ముస్లిం సంక్షేమ సంఘానికి సంబంధించిన దూదేకుల కులస్తు లకు ప్రభుత్వపరంగా రావలసిన అన్ని సౌకర్యాలు కల్పించడానికి తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పాలగిరి మౌల తెలిపారు రాష్ట్ర సంఘం తమపై నమ్మకంతో నియమించడం పట్ల రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలిపారు.

## కమలాపురం నూతన కమిటీ ఎన్నిక



కమలాపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

కమలాపురం టౌన్‌లో కమలాపుర నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నికలో భాగంగా ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి 9ఏళ్ల గడిచినా ఎస్సీ వర్గీకరణ ఊసే ఎత్తని బీజేపీని మదకృష్ణ నిలదీయకుండా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మీద దాడి చేయడం ఎంఆర్‌పీఎస్ ఉద్యమాన్ని పక్కదోవ పట్టించడమని ఆయన తెలిపారు. మాదిగలపై పెట్టిన కేసులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేటికీ ఎత్తివేయకపోవడం అత్యంత బాధాకరం. వందకు 65 శాతం వైసీపీకి ఓట్లు వేసి గెలిపిస్తే మాదిగలపై వివక్ష చూపడం సీఎం జగన్‌కు తగదన్నారు. తక్షణమే కేసులు ఎత్తివేయాలని పేరుపోగు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమలాపురం నియోజకవర్గానికి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షులుగా చిన్నపాపిగాళ్ల చెంద్రాయుడు, చెన్నూరు, కమలాపురం, పెండ్లిమర్రి, వి.ఎన్.పల్లె మండలాల కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. అంతేకాకుండా మాదిగల డిమాండ్ల సాధనకై చలో వియవాడ అక్టోబరులో మాదిగల యుద్ధబేరి మహాసభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి.శివ, రాష్ట్ర అధికార ప్రతినిధి హరిబాబు, భాస్కర్, రాములయ్య, గంగరాజు, పత్తూరు బాబు, నాగార్జున, సంజీవ్, రాజా, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా దాసరి రవిశంకర్ కేక్ కటింగ్

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ 50వ పుట్టిన రోజు శుభసందర్భంగా పులివెందుల నియోజకవర్గం జనసేన నాయకులు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో వేంపల్లె మదర్ థెరిసా అనాథాశ్రమంలో పేదల మధ్య కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. రవిశంకర్ మాట్లాడుతూ అనాథాశ్రమం ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ పుట్టిన రోజు జరుపుకోవడం నాకెంతో సంతోషకరమన్నారు. 2024లో కాబోయే సీఎం పవన్‌కల్యాణ్ అని ప్రజలకు మేలు జరగాలంటే ఆయన సీఎం కావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మంచి పరిపాలన కావాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డా.మౌనీష్, మధుసూదన్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పందెలపల్లి, కెఎస్‌ఆర్‌పల్లి చెరువులకు నీరందించాలి



లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని రైతులు వర్షాలు పడక బోర్లలో బావులలో నీరు అడుగంటి పోవడంతో రైతు లు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిదృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి వెలిగల్లు రిజర్వాయర్ ద్వారా మండలం లోని పందిళ్ళపల్లి , కుర్నూతల, కస్తూరి రాజు గారి పల్లి మద్దిరేవుల గ్రామం వరకు వెలుగల్లు కాలువ పూడికలు తీయించి చెరువులకు నీరు నింపే కార్యక్రమం చేపట్టడం రైతులకు ఉపయోగ కరమని మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షులు సిద్దక రామచంద్రారెడ్డి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోల్ రెడ్డి సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వీరు మాట్లా డుతూ, మండలంలోని రైతులకు నీటి కొరతను తీర్చేందుకు వెలుగల్లు కాలువ ద్వారా చెరువులకు నీటిని నింపే కార్యక్రమం చేపట్టడం ద్వారా మండ లంలోని రైతులకు పంటలు వేసుకోవడానికి చాలా మేలు జరుగుతుందని అన్నారు, ఈ కార్య క్రమంలో గ్రామ నాయకులు, వెంకటేష్, గురుమూర్తి, ప్రభాకర్, రాజా, కృష్ణయ్య, గంగులయ్య, గ్రామ రైతులు మొదలగు వారు పాల్గొని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు

## వైవీయూ కళాశాల టీచర్లు 5గురికి రాష్ట్ర ఉత్తమ గురువు పురస్కారాలు



వైవీయూ సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

యోగివేమన విశ్వవిద్యాలయం పోస్టు గ్రాడ్యుయేషన్ కళాశాల ఆచార్యులు నలుగురికి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారాలు వరించాయి. సోషల్ సైన్సు విభాగంలో విశ్వవిద్యాలయ మనోవిజ్ఞానశాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా. కె. లలిత, డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజిమెంటు సహ ఆచార్యులు డా.పి. సరిత , లైఫ్ సైన్సెస్ విభాగంలో వృక్షశాస్త్ర శాఖ ఆచార్యులు ఎ. మధుసూదన్ రెడ్డి, డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజి ఆచార్యులు ఎ.చంద్రశేఖర్, ఫిజికల్ సైన్సు ఆచార్యులు జి. కాత్యాయని 2023 సంవత్సరానికి 'విశ్వవిద్యాలయ ఉత్తమ అధ్యాపకులు'గా ఎంపికయ్యారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంటు శ్యామలరావు నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 40మంది ఆచార్యులను పురస్కారాలకు ఎంపిక చేయగా అందులో అయిదుగురు యోగివేమన విశ్వవిద్యాలయ ఆచార్యులు ఉండడం గమనార్హం. డా. సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా ఈ నెల 5వ తేదీ ఉదయం 10.30 విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వ విద్యాలయం కట్టమంచి రామలింగారెడ్డి కన్వ న్షన్ హాల్లో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ చేతుల మీదుగా -పురస్కారాన్ని అందుకోనున్నారు. వైవీయూ నుంచి ఎంపికైన అయిదుగురు సహ ఆచార్యులు డా.లలిత డా.సరిత, ఆచార్యులు మధు సూదన్రెడ్డి, చంద్రశేఖర్, కాత్యాయనిలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఆచార్య ఎస్ .రఘునాథరెడ్డి అభినందించారు.

## వరాల తల్లి ఆరోగ్య మాత

– రెవ ఫాదర్ మనోహర్ గడికోట



కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

మరియ తల్లిని అడిగిన ప్రతి ఒక్కరికి ఆమె అభయ హస్తాన్ని అందిస్తూ వారు కోరిన కోర్కెలను తీర్చే వరాల తల్లిగా ఆరోగ్యమాత కడపలో కొలువై ఉన్నదని, ప్రతి ఒక్కరూ మరియ తల్లిని దర్శించి మీ తలలను కోరికలను సాకారం చేసుకోవాలని, చిత్తూరు మల్టీ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ రెవ ఫాదర్ గడికోట మనోహర్ తెలిపారు. కడప అపోస్తలిక పాలనాధికారి మోస్ట్ రెవ బిషప్ డా.గాలిబాలి తండ్రి ఆదేశాల మేరకు ఆరోగ్యమాత ఉత్స వాలో భాగంగా 6వ రోజు రెవ ఫాదర్ నాదన్ మైకల్ దివ్యబలిపూజను సమర్పించగా మనోహర్ దివ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం కోరిన కోరికలను తీర్చే వరాల తల్లి మన సమీపంలోనే ఉన్నదని ఆమెను ముఖాముఖీగా దర్శించి దివ్య సన్నిధిలో ఆమెను వేడుకొనిన వారందరికీ వరాలను అందించిందని అందుకు నిదర్శనమే ప్రతి రోజు వందలాది మంది విశ్వాసులు కృతజ్ఞతతో దివ్య బలి పూజను కానుకలను, సేవ కార్యక్రమాలను సమర్పిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం నవదిన పూజా ప్రార్థనలకు వచ్చిన గురువులకు, విశ్వాసులందరికీ రుచికరమైన సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు, సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్స న్, ఆరోగ్యమాత అమ్మగార్లు, ప్రకాష్‌రెడ్డి, మర్రెడ్డి, జయరాజు, విజయ్, సౌజన్య, స్వరూప రాణి, ఏంజెలినా, రీటా, మేరీ టీచర్, శ్యామల పాల్గొన్నారు.

## ఆదిత్య ఎల్1 విజయవంతంతో కీర్తి దిగంతాలు దాటింది

– తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో) ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆదిత్య ఎల్-1 ప్రయోగం విజయవంతం కావడంపై కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఆదిత్య ఎల్-1 ప్రయోగం విజయవంతం కావడంతో సంతోషకరమని, ఇది భారత ప్రజలందరికీ గర్వకారణమని ప్రయోగం విజయంతో భారతదేశ కీర్తి దిగంతాలు దాటిందన్నారు. ఇంతటి మహా యజ్ఞంలో అంకిత భావంతో శ్రమించిన ఇస్రో శాస్త్రవేత్తలకు, టెక్నికల్ నాన్ టెక్నికల్ సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ టిడిపితోనే : బత్యాల



వీరబల్లి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రజలందరికీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఒక్క టీడీపీ తోనే సాధ్యమని రాజంపేట నియోజకవర్గం నాయకుడు బత్యాల చెంగల్ రాయుడు తెలిపారు. ఆదివారం మండల టిడిపి నాయకులు మహాశక్తి కార్యక్రమం, భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించారు ఈ కార్యక్రమాలకు రాజంపేట నియోజకవర్గ నాయకుడు బత్యాల చెంగల్ రాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ కార్యక్రమంలో ముందుగా వీరబల్లి బస్టాండ్ కూడలి నుండి ర్యాలీగా కొత్త పేట వరకు, అక్కడ నుండి కేఎంపల్లి మీదుగా బస్టాండ్ కు ర్యాలీ నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ, తల్లికి వందనం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఫ్రీ అంటూ అందరికీ వివరించారు అనంతరం బస్టాండ్ కూడలి వద్ద సమావేశం నిర్వ హించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ ఒక టిడిపి తోనే సాధ్యమని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారి ఇబ్బందిని గమనించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మేనిఫెస్టోలో ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి వెంకటరమణ నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు చదివే కాంతమ్మ, టిడిపి పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి రాయా వెంకటేశ్వర్లు నాయుడు, బీసీ సాధికార సమితి అధ్యక్షుడు గుట్ట బాబు, మాజీ సర్పంచ్ రవి నాయుడు, యూనిట్ ఇన్చార్జ్ సురేష్, అసెంబ్లీ రాజంపేట పార్లమెంటరీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి చెన్నూరి పవన్ కుమార్, సానేపయ గ్రామ కమిటీ అధ్యక్షుడు శివ, టిడిపి సీనియర్ నాయకుడు గొంది రాజగోపాల్‌నాయుడు, వనం సురేంద్ర నాయుడు, గుగ్గిళ్ళ వెంకటేష్, పవన్ రెడ్డయ్య, ఒదివీడు శ్రీను బూత్ కన్వీనర్ గంగాధర్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విష ద్రావణం తాగి వ్యక్తి మృతి

చిన్నమండెం సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని టీ సాగిబండ కస్బ నివాసి అయిన షేక్ మాంసాబ్ వైస్ (65) అనారోగ్య కారణంగా బాధపడుతూ ఉండేవాడని ఈ క్రమంలో సెప్టెం బర్ 1 వ తేదీన కడుపునొప్పికి తాళలేక విష ద్రావణం త్రాగాడని, వెంటనే అతనిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, వైద్యం జరుగు తుండగా సెప్టెంబర్ 2వ తేదీన చనిపోయినట్లు అతని కుమారుడు నిర్ధా రించినట్ల చనిపోయిన వ్యక్తి కుమారుడైనటువంటి అన్వర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్యవైశ్య సభ 133వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో ఆర్యవైశ్య సభ 133వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. స్థానిక శ్రీ కన్యక పరమేశ్వరి దేవి ఆలయంలో సభ అధ్యక్షుడు బుసెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. మొదటగా అధ్యక్షుడు రామ్మోహన్రావు ప్రసంగం అనంతరం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక నివేదికను చదివి వినిపించారు, అనంతరం గత సంవత్సరం దసరా ఉత్సవాలకు సంబంధించి జమఖర్చులు సభయొక్క జమాఖర్చుల గురించి అధ్యక్షులు సభ్యులకు 2023 సంబంధించి దసరా మహోత్సవానికి ఆగు ఖర్చుల గురించి ఇతర విషయాలపై అధ్యక్షులు సభ్యులు చర్చించారు.

## నేడు అసర్ల గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ



గాలివీడు సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని గోరాన్ చెరువు గ్రామ బండ పల్లి బావుల మలుపు వద్ద గ్రామస్థులు గుడి నిర్మాణానికి నేడు సోమవారము అసర్ల గంగమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసి, పనులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతు ఆసర్ల గంగమ్మ అమ్మవారి దేవాలయం నిర్మించాలని సంకల్పించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా కోరారు.

## మస్తాన్‌ను పరామర్శించిన బత్యాల

వీరబల్లి సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగం గా వీరబల్లి మండలంలో రాజంపేట టిడిపి నాయకుడు బత్యాల చెంగల్‌రాయుడు పర్యటించారు ఈ సందర్భంగా గత నెల 28వ తారీఖున వార్త పత్రికలో ప్రచురితమైన "నన్ను ఆదుకోండి సారూ" అనే శీర్షికన ఒక కథనం ప్రచురితమైంది. అందులో భాగంగా రాజంపేట నియోజకవర్గ నాయకుడు మండల టిడిపి నాయకులు మండల కేంద్రంలోని మస్తాన్ ఇంటికి వెళ్లి పరామర్శించాడు. అందుకు మస్తాన్ తనకు యాక్సిడెంట్ అయి సుమారుగా 15 లక్షలు ఖర్చు పెట్టుకుని సీఎం సహాయ నిధికి అప్లై చేసుకొని సుమారుగా సంవత్సరం కావస్తున్నా ఇంత వరకు సీఎం సహాయ నిధి నుంచి ఎలాంటి సమాచారం లేదన్నారు. నాయకులు చుట్టూ కాల్ అరిగేలా తిరిగినా ఫలితం లేదన్నారు. చివరకు అన్నమయ్య కలెక్టర్‌కు కూడా మొరపెట్టుకున్నా ఫలితం లేదనీ బోరుమన్నాడు. అందుకు స్పందించిన బత్యాల తమ ప్రభుత్వం రాగానే అతనికి అన్ని విధాల సహాయం చేస్తానని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ అధ్యక్షుడు కొన్ని రవినాయుడు, మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, మాజీ సర్పంచ్ కొల్లి వెంకట రమణ నాయుడు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాల గుట్టు విప్పే ఫోరెన్సిక్



రోజూ పత్రికలు, టివిల్లో వార్తలెన్నో మనం చూస్తున్నాం. ఎన్నో ట్విస్టులు.. మరెన్నో సందేహాలు.. వీటన్నింటికి సమాధానమే ఫోరెన్సిక్ సైన్స్. ప్రపంచవ్యాప్తంగా నేరాలు, ఆర్థిక మోసాలు ఎక్కువయ్యాయి. మన దేశంలోను వీటి సంఖ్య తక్కువేమీ కాదు. అయితే చాలా సందర్భాల్లో పోలీసు విచారణలో లైంగిక దాడి, హత్యకు కారకులు దొరకడం లేదు. ఎన్నో కేసులు మిస్టరీగానే మిగిలి పోతున్నాయి. అసలు నేరగాళ్లను గుర్తించడానికి ప్రత్యేక నైపుణ్యాలున్న వ్యక్తులపై ఆధారపడడం తప్పని సరవ్వతోంది. ఆధారాలు అన్వేషించి, అసలు దోషుల గుట్టు విప్పడానికి ఆవిర్భవించిందే ఫోరెన్సిక్ సైన్స్. ఫోరెన్సిక్ సైన్స్ అంటే కేవలం హంతకులను గుర్తించే శాస్త్రమే కాదు. మోసగాళ్లను పట్టించే దివ్యాస్త్రం కూడా. అగ్నిప్రమాదాలు, ఫోర్జరీ సంతకాలు, మార్ఫింగ్, సైబర్ నేరాలు.. ప్రతిదీ ఫోరెన్సిక్‌తో ముడిపడి ఉన్నదే. ఈ రంగంలో కెరియర్ అవకాశాలు విస్తరిస్తున్నాయి. ఇందుకు డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయిలో పలు కోర్సులు ఆవిర్భవించాయి. కేవలం ఈ తహా కోర్సులు అందించడానికి ప్రత్యేకం ఒక విశ్వవిద్యాలయ ఏర్పడింది. ఫోరెన్సిక్ సైన్స్‌పై ఆసక్తి ఉన్నవాళ్లు డిగ్రీ నుంచే ఈ కోర్సును చదువవచ్చు. సైన్స్ గ్రూప్‌తో ఇంటర్ చదివిన విద్యార్థులు బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో ప్రవేశం పొందవచ్చు. సైన్స్ సబ్జెక్టులో డిగ్రీ పూర్తి చేసినవారు ఎమ్మెస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో చేరడానికి అర్హులు. పీజీ అనంతరం పీహెచ్‌డీ కోర్సులు ఉన్నాయి. అలాగే పలు సంస్థలు సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించడం, లభ్యమైన సమాచారాన్ని విశ్లేషించి అసలు దోషి ఎవరో నిర్ధారించడం ఫోరెన్సిక్ నిపుణుల కర్తవ్యం. కొన్నిసార్లు ఎలాంటి ఆధారాలూ లభించవ్వ. తర్కాన్ని ఉపయోగించి, పలు కోణాల్లో ఆలోచించి దోషిని గుర్తించడం పెద్ద సవాల్‌గా మారుతుంది. ఫోరెన్సిక్ సైన్స్‌లో అంతర్గతంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మెడిసిన్, సైకాలజీ, స్టాటిస్టిక్స్.. ఇలా పలు సబ్జెక్టులు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఫోరెన్సిక్ సైన్స్‌లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందుకు తగినట్లుగానే మనదేశం సన్నద్ధమవ్వతోంది. కేవలం ఈ రంగంలో అధ్యయనం కోసమే గుజరాత్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటయింది. మనదేశంలో ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులకు ఈ విశ్వ విద్యాలయాన్ని ముఖ్యమైన సంస్థగా చెప్పుకోవచ్చు. ఆడియో టేపుల్లో గొంతును విశ్లేషించడానికి ఫోరెన్సిక్ స్పీచ్ సైన్స్ ఉపయోగపడుతుంది. స్పెక్ట్రోగ్రామ్స్‌పై వాయిస్ శాంపిల్స్ ఉపయోగించి సులువ్వగానే ఆ గొంతు ఎవరిదో నిర్ధారిస్తారు. ఈ విభాగంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ - మైసూర్ సంస్థ ఫోరెన్సిక్ స్పీచ్ సైన్సెస్, ఫోరెన్సిక్ అకౌంటింగ్ కోర్సులు అందిస్తోంది. ఫోరెన్సిక్ అకౌంటింగ్ ద్వారా ఆర్థిక నేరగాళ్లను గుర్తించడం సాధ్యమవ్వతుంది. పాఠ్యాంశాల ద్వారా ఈ విభాగానికి సంబంధించిన సాంకేతిక నైపుణ్యాలను తెలుసుకోవచ్చు. అయితే వాస్తవ పరిస్థితిని నిశితంగా గమనించినప్పుడే ఏవైనా ఆధారాలు లభిస్తాయి. ఉన్న సమాచారాన్ని భిన్న కోణాల్లో విశ్లేషించడం, తర్కం, ఆప్టిట్యూడ్‌లతో మరింతగా రాణించవచ్చు. అకడమిక్ పరిజ్ఞానంతో పాటు సైన్స్‌కు చెందిన విభాగాల్లో అవగాహన ఉన్నవాళ్లు మరింత సమర్థంగా రాణించడం సులువవ్వతుంది. సునిశిత పరిశీలన, విశ్లేషణ సామర్థ్యం ఈ రెండూ ఎంతో ముఖ్యం. కొన్నిసార్లు ఇతర విభాగాలకు చెందిన నిపుణులతో కలిసి పనిచేయాల్సి వస్తుంది. అప్పుడప్పుడు అవుట్‌డోర్ పని కూడా తప్పదు. సైన్స్ అంటే ఆసక్తి, గణితంలో ప్రావీణ్యం, సమాచారాన్ని విశ్లేషించగలగడం, లోతుగా ఆలోచించడం, వాస్తవానికి దగ్గరగా ఊహించడం, తర్కం, సునిశిత పరిశీలన ఉన్నవాళ్లు ఈ కోర్సులో రాణించడానికి అవకాశాలు ఉన్నాయి.

అభ్యర్థి చదువ్వకున్న కోర్సును బట్టి ఫోరెన్సిక్ పాథాలజిస్ట్, క్రైమ్ ల్యాబొరేటరీ అనలిస్ట్, ఫోరెన్సిక్ ఇంజినీర్, ఫోరెన్సిక్ ఆర్కిటెక్ట్స్, ఫోరెన్సిక్ వెటర్నరీ సర్జన్, వైల్డ్ లైఫ్ ఫోరెన్సిక్ స్పెషలిస్ట్, ఫోరెన్సిక్ సైకియాట్రిస్ట్, ఫోరెన్సిక్ టాక్సికాలజిస్ట్, ఫోరెన్సిక్ అడోంటాలజిస్ట్, ఫోరెన్సిక్ సెరోలజిస్ట్.. తదితర హోదాల్లో ఫోరెన్సిక్ నిపుణులు బాధ్యతలు నిర్వర్తిసారు.

ప్రభుత్వ ప్రైవేటు ఏజెన్సీలు, ఆసుపత్రులు, ల్యాబొరేటరీల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఎంచుకున్న స్పెషలైజేషన్‌పై అవకాశాలు ఆధారపడి ఉంటాయి. కొన్ని కార్పొరేట్ సంస్థలు ఫోరెన్సిక్ నిపుణులను డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకుంటున్నాయి. యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్, మాస్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, కన్స్యూమర్ ప్రొటెక్షన్ అండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ వంటి విభాగాల్లో అవకాశాలు లభిస్తాయి. సెం ట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఇంటెలిజెన్స్ బ్యూరో, పోలీస్ శాఖల్లో ఫోరెన్సిక్ ఉద్యోగాలు ఉంటాయి. ఫ్రీలాన స ర్‌గా రాణించడానికి రాష్ట్రానికి చెందిన ఫోరెన్సిక్ విభాగం నుంచి సర్టిఫికేషన్ తీసుకోవాలి. ఫోరెన్సిక్ టాక్సికాలజీ, ఫోరెన్సిక్ బయాలజీ, క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ విభాగాల్లో ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారు.

# మహాశివునికి త్రిశూలం వితరణ

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలో మల్లయ్యకొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి తంబళ్లపల్లె రిటైర్డ్ టీచర్ కె.అరుణ కుమారి, ప్రభాకర్‌రావు దంపతులు పంచలోహ త్రిశూలాన్ని వితరణ చేస్తున్నారు. ఈ త్రిశూలాన్ని ఈనెల 11వ తేదీన మల్లికార్జున స్వామి ఆలయ కమిటీకి సమర్పించనున్నట్లు వారు తెలిపారు. అరుణకుమారి, ప్రభాకర్‌రావు దంపతుల దాతృత్వంపై మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాదాయశాఖ ఈవో రమణ, రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, ఆలయ కమిటీ సభ్యులు శివ, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు రేణుమాకులపల్లి సచివాలయ ప్రారంభోత్సవం

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లి నూతన సచివాలయ భవన సముదాయాన్ని సోమవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి లాంచనంగా ప్రారంభిస్తారని కాంట్రాక్టర్ కొప్పం కోటేశ్వర్‌రెడ్డి, వాటర్ షెడ్ ఛైర్మన్ కొప్పల ప్రకాష్‌రెడ్డిలు తెలిపారు. అదే విధంగా పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం జరుగుతుందని మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# వైసీపీలో చేరేందుకు హనీఫ్ రంగం సిద్ధం

**కలికిరి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



కలికిరి మండలం మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు ఎం.ఐ.హనీఫ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కలికిరి మైనార్టీ జేఏసీ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే గతంలో కరోనా సమయంలో కరోనాతో మృతి చెందిన మృతదేహాలను కుటుంబం వారే పట్టించుకోని తరుణంలో హనీఫ్ తన మైనార్టీ జేఏసీ సభ్యులతో సుమారు వందలాది మృతదేహాలకు తమ సొంత నిధులతో అంత్యక్రియలు జరిపి పలువురితో శభాష్ అనిపించుకున్నారు. దీంతో పలు పార్టీల నాయకులు సైతం హనీఫ్ సేవలను అభినందించారు. మాజీ సీఎం తెదేపా అధినేత సైతం అభినందించి తెదేపాలోకి ఆహ్వానించి రాష్ట్ర పదవి సైతం హనీఫ్‌కు ఇవ్వడం జరిగింది. కొన్ని సంఘటనల మేరకు హనీఫ్ తెదేపాకు రాజీనామా చేసి గత కొద్ది కాలంగా పార్టీలకు దూరంగా ఉన్నారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్ ఖాన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ కోఆప్షన్ మాజీ మెంబర్ ఫయాజ్ అహ్మద్ ఖాన్, పలువురు వైసీపీ నేతలు హనీఫ్‌ను వైసీపీలో చేరేందుకు చర్చలు జరిపారు. దీంతో హనీఫ్ పార్టీలో చేరేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఇటీవల హనీఫ్ రాజంపేట పార్లమెంట్ ఎంపీ వెంకట మిథున్‌రెడ్డిని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని అదే విధంగా వైసీపీ సీనియర్ నాయకుడు హరీష్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరికపై చర్చించినట్లు ప్రచారం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఆదివారం హనీఫ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ కలికిరిలో రాజంపేట ఎంపీ వెకట మిథున్‌రెడ్డి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపారు. ఆ రోజు తన అనుచరులతో కలికిరిలో పార్టీలో చేరనున్నట్లు హనీఫ్ పేర్కొన్నారు.

# బస్సుయాత్రపై కరపత్రాల ఆవిష్కరణ



**మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి విశాఖపట్టణం నుంచి ప్రారంభమైన బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఆదివారం రాష్ట్ర సమితి సభ్యులు క్రిష్ణప్ప కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 6న పట్టణంలో బస్సుయాత్ర కర్యాక్రమం ఉంటుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రాజెక్టుల నిర్మాణాల వైఫల్యాలపై సదస్సు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దయ్య, మల్లేష్, హరీష్, రాజెమ్మ, భూదేవి, చంద్రశేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లటిక్ పోటీల్లో ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థి



**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

తిరుపతిలో జరిగిన అథ్లిటిక్ పోటీల్లో మదనపల్లెకు చెందిన ఢిల్లి పబ్లిక్‌స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అంకిత షాట్‌పుట్‌లో ప్రథమ బహుమతి గెలిపొందింది. ఈ విద్యార్థి షాట్‌పుటలో 5.99మీటర్లు వేసి ప్రథమ స్థానం సాధించడంతో స్కూల్ యాజమాన్యం అభినందించారు. వీరితో పాటు పిఈటిలు సరస్వతి, గౌస్‌బాషా, అలీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసించారు.

# వినాయకుని గుడిలో చోరీ

**కురబలకోట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**



మండలంలోని ముంబై-చెన్నై రహదారిలో అంగళ్ళు టమోటా మార్కెట్ వద్ద వినాయకుని గుడిలో శనివారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు గుడిముందున్న గేట్లు తాళాలు పగలుకొట్టి, ఆలయంలోని హుండీని పెకలించారు. అందులో భక్తులు చెల్లించిన కానుకులు చోరీ చేశారు. దోచుకెళ్లిన హుండీని ఆలయం వెలుపల పడవేశారు. ఆలయ నిర్వాహకులు మల్‌రెడ్డి ఆదివారం ఉదయం గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముదివేడు ఏఎస్ఐ గజేంద్ర ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# డ్వాక్రాగ్రూపు లీడర్‌పై హత్యాయత్నం

## కేసు నమోదు చేసిన ఎస్ఐ చంద్రశేఖర్

**రామసముద్రం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

రామసముద్రం మండలం మూగవాడి పంచాయితీ పెద్దనపల్లెలో కాపురం ఉండు సరస్వతి వెంకటరమణలు భార్యభర్తలు సరస్వతి డ్వాక్రాలీడర్‌గా పనిచేసేది. డ్వాక్రాగ్రూపులీడర్ సరస్వతిని మూగవాడి పంచాయితీ ఎం.కొత్తూరుకు చెందిన గంగరాజు అనే వ్యక్తి సరస్వతి సెల్‌నెంబర్ సేకరించి వేధించేవాడని, ప్రతిరోజూ వివిధ పోన్లతో పోన్‌చేసి విసిగించేవాడని ఫిర్యాదులో పేర్కొంది. ఇలా ఏడాదిగా పోన్‌చేసి పలు రకాలుగా మనస్సును చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిపింది. గత వారం రోజులుగా నిన్ను వివాహం చేసుకొంటానని వేదింపులకు గురిచేసేవాడని పేర్కొంది. శనివారం సాయంత్రం 7గంటలకు సరస్వతి భర్త వెంకటరమణకు ఫోన్‌చేసి నా వద్ద డబ్బులు తీసుకొందని, తిరిగి ఇవ్వలేదని నానాభూతులు తిట్టాడు. దీంతో ఒకరినొకరు పోన్‌లోనే సంబాషణలుచేసుకొన్నారు. తిరిగి గంగరాజు అదేరోజు అర్థరాత్రి 12గంటలకు సరస్వతి ఇంటిలోకి చొరబడి కత్తితో దాడిచేసి ఆమెతో పాటు పలువురిని గాయపరిచి రక్తగాయాలు చేశాడు. దీంతో పోలీసులను ఆశ్రయించిన సరస్వతి ఫిర్యాదు మేరకు గంగరాజుపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

# 7న గోవర్థన్‌గిరిలో శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలు

## కమిటీ సభ్యులచే కరపత్రాలు ఆవిష్కరణ



**మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌ల వద్ద ఉన్న గోవర్థన్‌గిరిలో 7న శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం శ్రీక్రిష్ణ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిటీ సభ్యులు శ్రీక్రిష్ణజన్మాష్టమి వేడుకలు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమలోనే అతిపెద్ద దేవాలయంగా వెలసియున్న శ్రీక్రిష్ణ ఆలయంలో జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 5గంటలకు అభిషేకాలు, 9గంటలకు కళ్యాణోత్సవం, 3గంటలక వసంతోత్సవం, 5గంటలకు స్వామివారి ఊరేగింపు జరపబడుతుందన్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొనేవారు రూ.1016లు చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. నిత్య అభిషేకాలకు రూ.750లు చెల్లించి పాల్గొనాలన్నారు. జన్మాష్టమి వేడుకల్లో పట్టణప్రజలు, భక్తులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# సిపిఐ బస్సుయాత్రను జయప్రదం చేయండి

## నియోజకవర్గ కార్యదర్శి మురళి



**మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 6న పట్టణంలో సిపిఐ బస్సుయాత్ర నిర్వహించనున్నట్లు నియోకవర్గ కార్యదర్శి మురళి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిజెపి, వైసిపి ప్రభుత్వాల నుండి రాష్ట్రం, దేశాన్ని కాపాడుకునేందుకు సిపిఐ నిర్వహిస్తున్న బస్సుయాత్ర విజయవంతం చేయాలన్నారు. బస్సుయాత్ర సందర్భంగా హంద్రీ-నీవా, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ పనులు నిర్లక్ష్యంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ఈ రెండు ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. బస్సుయాత్రలో కార్మికులు, కర్షకులు, రైతాంగం, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవా, తిరుమల, మాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వళ్ళాల రాజు వంశీయులచే అన్నదానం

## గెవితిమ్మరాయ మోరులో వందేళ్ళుగా పూజలు

## వళ్ళాలవేణుగోపాల్, వి.వి.రాజులు



**రామసముద్రం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలం దిన్నిపల్లె సమీపాన గెవితిమ్మరాయమోరులో వెలసిన శ్రీ వీరమంగమ్మ ఆలయం వద్ద శ్రావణ మాసమంతా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ ఆలయంలో వళ్ళాల వంశీయులు తర తరాలుగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగానే పద్మశ్రీ డాక్టర్ శోభరాజు, సిఐ శ్రీధర్ రాజు, స్వర్గీయ వి.శంకర్‌రాజుల ఆధ్వర్యంలో పూర్వీకురాలు వీరమంగమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించడం జరిగింది. తెవితిమ్మరాయ మోరు వద్ద వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి గుడిలో భక్తిశ్రద్దలతో భక్తులు దర్శించుకొన్నారు. ఆలయం వద్ద ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్, అనీల్‌స్వామిలు ప్రజలను, భక్తులకు స్వామివారిని దర్శింపచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కొండపై వెలసియున్న శిఖరాన్ని భక్తులు కాలినడకన వెళ్లి ప్రదక్షణలు చేసి మొక్కులు తీర్చుకొంటారు. ఉమ్మడి జిల్లాలతో పాటు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకొన్నారు. ఇందులో భాగంగా అన్నదానం నిర్వహించారు. గెవితిమ్మరా దర్శనంకు పోయే భక్తుల కోసం గందోడి అంజప్ప ఆధ్వర్యంలో ఉచిత ఆటో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈయన 15సంవత్సరాల నుంచి ఈ ఉచిత ఆటోను భక్తుల సౌకర్యార్థం నడపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వేణుగోపాల్‌రాజు, వి.విశ్వనాథ్‌రాజు, జ్యోతి, లావణ్య, వానెమ్మ, దర్శన్‌రాజు, ప్రత్యూషరాజు, యశ్వంత్‌రాజు, శ్రేష్ట, జోయతిరాజు, లలిత, సాయిచరణ్ రాజు, హర్షిత, రాము, ఈశ్వర్, హరి, అరగారి వెంకటరమణ, గోవిందు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ చలపతిని ఆహ్వానించిన యాదవసంఘం

**మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**



మదనపల్లెలో ఈనెల జరిగే శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలకు విచ్చేయాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిని ఆదివారం యాదవసంఘం కమిటీ సభ్యులు ఆహ్వానించారు. పట్టణంలోని అనపగుట్టలోని గోవర్థనగిరి శ్రీక్రిష్ణ ఆలయంలో జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తామని ఈ వేడుకలకు రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డప్పయాదవ్, క్రిష్ణమూర్తి, గురుశంకర్, గుర్రప్ప, క్రిష్ణాయాదవ్‌లు పాల్గొన్నారు.

# నూతన ఫింఛన్లు మంజూరు

**కురబలకోట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

కురబలకోట మండలానికి నూతనంగా ప్రభుత్వం 429 పెన్షన్లు మంజూరు చేసిందని ఎంపిపి దస్తగిరిసాబ్ తెలిపారు. గ్రామాల వారీగా అంగళ్ళు 48, నందిరెడ్డిగారిపల్లె55, కురబలకోట 43, ఎర్రబల్లి 35, కనసానివారిపల్లె 37, మట్లివారిపల్లె 54, ముదివేడు 59, దాదంవారిపల్లె 16, పిచ్చలవాండ్లపల్లె 19, తెట్టు 36, చింతమాకులపల్లె 27చొప్పున నూతన పించన్లు మంజూరు అయినట్లు తెలిపారు. నూతన పింఛన్‌దారుల్లో దరహాసం వెదజల్లుతున్నట్లు తెలుస్తోంది..

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**పీలేరు, సెప్టె ంబరు 3 ప్రభాతవార్తః**

పట్టణంలోని ఎస్వీ డీలక్సు రోడ్డులో నూతనంగా నిర్మించిన చిన్న పిల్లల, జనరల్ అమత ఆసుపత్రిలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో దాదాపు 100 మంది రోగులకు చికిత్సలు చేయించుకున్నారు. ప్రముఖ వైద్యులు కిరణ్‌కుమార్‌రెడ్డి, సౌమ్యారెడ్డిలు మాట్లాడుతూ పుట్టుకతో వచ్చు పచ్చకామెర్లుకు ఇంక్యుబేటర్ సదుపాయం, ఆసుపత్రులలో చిన్నపిల్లలతో పాటు రోగులకు అందరికి ల్యాబ్ పరీక్షలు సౌకర్యంగా ఐసీయూ, ఎక్సరే, ఈసీజీ, పీడీ యాట్రిక్ అండ్ అడల్ట్ స్పెషల్ రూమ్, సెంట్రల్ ఆక్సిజన్ ఫెసిలిటి, నెబులైజేషన్, వెంటిలేటర్ సౌకర్యం, న్ని రకాల వైద్యం అందుబాటులో ఉంటుందని వైద్యులు తెలిపారు. బరువు పెరగకపోవడం, ఎదుగుదల లేకపోవడం వంటి న్యూట్రిషియన్ సంబంధిత వ్యాధులు, పిల్లలలో కలుగు చర్మసంబంధిత వ్యాధులు, రక్తహీనత, కలిన, తెగిన, గాయాలకు ప్రత్యేకంగా చికిత్స అందిస్తామని అన్నారు. అలాగే గుండెపోటు , బ్రెయిన్ స్ట్రోక్, మూర్ఛ, పాముకాటు, పాయిజన్ వంటి వాటికి జ్వరం జలుబు, దగ్గు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ వాటన్నిటికి చికిత్స అందిస్తామన్నారు. అన్ని రకాల టీకాలు వ్యాక్సినేషన్, మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ లాంటి వ్యాధులుకు చికిత్స అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు రామాంజినేయ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఓ ప్లాంటుకు నూతన మోటరు ఏర్పాటు



**పీలేరు, సెప్టెంబరు 3 ప్రభాతవార్తః**

పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంటు మరమ్మతులకు గురికావడంతో స్థానిక సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా స్పందించి నూతన మోటరు అమర్చి ప్రజల దాహార్తిని తీర్చారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే మా దష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఈఓ ప్రసాద్‌రెడ్డి, వార్డు మెంబరు నాగరాజనాయక్, ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, మునీర్, నాయకులు ఉబేదుల్లా, కుసుమశేఖర్‌రెడ్డి, బోదేషా తదితరులు పాల్గొన్నారు.

# భర్త దాడిలో గాయపడిన భార్య మృతి

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

భర్త చేసిన దాడిలో గాయపడిన భార్య తిరుపతి ఆస్పత్రిలో చికిత్సలు పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. మూడురోజుల క్రితం భార్యభర్తల మధ్య జరిగిన ఘర్షణలో భర్త కొడవలితో భార్యను నరికిన విషయం విధితమే. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని బాపూజి మున్సిపల్ పార్క్ సమీపంలో నివాసం వున్న రఘు, భార్య లక్ష్మిదేవి (53)లు పండ్ల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరి మధ్య కుటుంబకలహాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం తెల్లవారిఝామున రఘు కొడవలితో భార్యపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో లక్ష్మిదేవి తీవ్రంగా గాయపడింది. అప్పటి నుంచి తిరుపతి వైద్యశాలలో చికిత్సలు పొందుతున్న అమె శనివారం మృతి చెందింది. మొదట్లో హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం హత్యకేసుగా మార్పు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ పోలీసులు తెలిపారు. మృతదేహంకు శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

# గోవుకు శ్రీమంతం



**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

అన్నమయ్యజిల్లా మదనపల్లె రూరల్ మండలంలోని ఇసుకనూతనపల్లెకు చెందిన ఉమాదేవి ఆదివారం గోవుకు శ్రీమంతం నిర్వహించింది. ఇసుకనూతనపల్లెకు చెందిన వెంకటరమణ, ఉమాదేవి దంపతులు వీరికి ఇద్దరు కుమార్తెలు. అయితే భర్త మృతి చెందడంతో కుటుంబ పోషణ నిమిత్తం పాడి ఆవును మేపుకొంటూ పాలను అమ్మి జీవించేంది. ఇలా ఆవుకు మరో రెండు ఆవులను కొనుగోలు చేసి తన కుమార్తెల వివాహం చేసింది. నేపథ్యంలో ఆవు(లక్ష్మి) రెండవ సారి ఐదు నెలల గర్భిణి కావడంతో గోమాతగా పిలుచుకొంటూ లక్ష్మీకి సాంప్రదాయ బద్దంగా శ్రీమతం చేయించింది. గ్రామంలోని పలువురు ముత్తైదువులను పిలిచి, స్వీట్లు పంచిపెట్టి, పసుపు,కుంకుమ పంచిపెట్టింది. ముత్తైదువులు సాంప్రదాయంగా ఆవుకు పసుపు, కుంకుమతో నలుగులు పెట్టి దీవించారు. దీంతో ఉమాదేవి ఇంట పండగ వాతావరణం నెలకొంది. పిల్లలకు, పెద్దలకు, గ్రామస్థులకు విందు భోజనం వడ్డించింది.కన్నబిడ్డలా గోవును చూసుకోవడం పలువురిని ఆకట్టుకొంది.

# జామియా మసీదు ఎన్నిక చెల్లదు

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలో జామియా మసీదు అధ్యక్షులుగా నూతన అధ్యక్షుడు నియామకం చెల్లదని రైల్వేకోడూరుకు చెందిన మత సభ్యులు మౌలా, షబ్బీర్, అహ్మద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వర్గానికి చెందిన ముస్లిం నాయకుడు తానే అధ్యక్షుడినని ప్రకటించడం పట్ల వీరు అభ్యంతరాన్ని ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా కోట్లాది రూపాయలు వసూలు చేసి మసీదు ముసుగులో గోల్‌మాల్ చేస్తున్నారని, దీనిపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, త్వరలో మసీదు సంఘస్థులతో సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షుని ఎను న్నకుంటామన్నారు.

# వర్షపునీరు తొలగించేందుకు చర్యలు



**వేంపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**

వేంపల్లె పట్టణంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో వర్షపునీరు ఇళ్లల్లోకి చేరింది. ఆదివారం ఉదయం సర్పంచి శ్రీనివాసులు ఆయా ప్రాంతాలను పరిశీలించి అధికారులతో మాట్లాడి వర్షపునీరు తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. పట్టణంలో అభివృద్ధి పనులు జరగడం వలన గండిరోడ్డులోని వైఎస్ఆర్ గెస్ట్‌హౌస్ వెనుక వైపు ఉన్న భరత్‌నగర్ కాలనీలో, 1వ వార్డులోని క్రిష్టియన్ కాలనీ, మెయిన్‌బజారు, కడప రోడ్డు, తదితర ప్రాంతాలలో డ్రైవనేజి వ్యవస్థ బ్లాక్ అయింది. దీంతో రోడ్లపై వర్షపునీరు చేరింది. కాలనీ వాసులు రాత్రంతా దిక్కుతోచని స్థితిలో గడిపారు. విషయం తెలుసుకున్న సర్పంచి శ్రీనివాసులు అధికారులతో మాట్లాడి వెంటనే వర్షపునీటిని తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్, పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇమామ్‌నగర్‌లో జలమయమైన రోడ్లు



**వేంపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**

వేంపల్లెలోని ఇమామ్‌నగర్‌లో శనివారం రాత్రి కురిసిన వర్షాలకు రోడ్లు జలమయం అయ్యాయి. తెదేపా రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్ మాట్లాడుతూ నాలుగు చినుకులు పడితేనే రోడ్లపైకి నీరు వచ్చే పరిస్థితి ఉంది. అలాంటిది భారీ వర్షం పడితే 4 వీధులు మోకాటిలోతున నీరు నిలిచే దుస్థితి ఏర్పడిందన్నారు. ఆ ప్రాంత వాసులు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాలకు ఇలా నిలిచిపోతే ఆ ప్రాంతంలో దోమల వలన ఇన్నపిల్లలకు విషజ్వరాలుకానీ, డెంగీ, తదితర జ్వరాలు వచ్చే పరిస్థితులు కూడా చాలా మెండుగా ఉన్నాయన్నారు. అందువలన ఇప్పటికైనా ఆ వీధులను కొంచెం ఎత్తైన రోడ్లు వేసి వర్షపునీరు డ్రైనేజిలో కలిసేలా ప్రయత్నం చేయాలని ఆయన అధికారులను విజ్ఞప్తి చేశారు. తిప్పారెడ్డి, శేషారెడ్డి, క్రిష్ణారెడ్డి, గోటూరు నాగభూషణం, మహబూబ్ షరీఫ్, హబీబ్, అమానుల్లా, తదితరులు సమస్య పరిష్కరించాలని కోరారు.

# గ్రామ పరిపాలనల్లో మార్పు రావాలి

## డిపిఓ ధనలక్ష్మి



**కురబలకోట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

గ్రామ పరిపాలనల్లో సెక్రటరీలు పాత్ర గొప్పదని పాలనలో మార్పు తీసుకురావాలని అన్నమయ్యజిల్లా డిపిఓ ధనలక్ష్మి అన్నారు. అంగళ్ళు వద్ద ఉన్న గోల్డన్ వ్యాలీ కళాశాలలో ఆదివారం గ్రామ పంచాయితీ కార్యదర్శుల మొదటిబ్యాచ్‌కు శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పంచాయితీ కార్యదర్శులకు గతనెల 29నుంచి ఈనెల 3వరకు జరిగిన మొదటిబ్యాచ్‌లో పాల్గొన్న కార్యదర్శులు వివిధ అంశాలపై శిక్షణను నిర్వహించారు. ఈ రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాన్ని పంచాయితీ కార్యదర్శులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రెండవ బ్యాచ్ 4వతేదినుంచి ప్రారంభం అవుతుందన్నారు. మొదటి విడత శిక్షణకు హాజరైన కార్యదర్శులకు ధృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్డన్‌వ్యాలీ కళాశాల ఛైర్మెన్ రమణారెడ్డి, మదనపల్లె డివిజనల్ పంచాయితీ అధికారి నాగరాజ, ఈఓఆర్‌డి అబ్దుల్‌షుఖూర్, గ్రామ సెక్రటరీలు శేషగిరికుమార్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కువైట్‌లో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి



**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి ఆదేశానుసారం మాలియా ప్రాంతంలో గల పవన్ ఆంధ్రా రెస్టారెంట్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అభిమానులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు మన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రతి తెలుగు వారి గుండెల్లో శాశ్వతంగా ఉంటారు. వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి కుల, మత, పేద ధనిక పార్టీలకు అతీతంగా అందాయన్నారు. ఆ జన హృదయ నేతకు గల్ఫ్ ప్రవాసాంధ్రుల తరపున నివాళులు అర్పించారు. ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయని మహేష్‌రెడ్డి, వైకాపా బీసీ ఇన్‌ఛార్జి రమణ యాదవ్, యువజన విభాగం ఇన్‌ఛార్జి మర్రి కల్యాణ్, మైనార్టీ ఇన్‌ఛార్జి గఫార్, షేక్ రహమతుల్లాలు మాట్లాడుతూ వైఎస్ఆర్ మహానేత ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చి విద్య, ఉద్యోగ అవకాశాలు వచ్చాయని గుర్తు చేశారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కూడా 4 శాతం అవకాశం కల్పించి ముస్లిం సోదరులు రాజకీయ ఎదుగుదలకు అవకాశమిస్తూ ఏకంగా 5 మందికి శాసనసభ టికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు అన్నాజీ, అబ్ తురబ్ మీడియా ప్రతినిధి ఆకుల ప్రభాకర్‌రెడ్డి, సేవాదళ్ ఇన్‌ఛార్జి గోవిందు, రాజు, మైనార్టీ నాయకులు షా హుసేన్, మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు సుబ్బారావు, యువజన విభాగం సభ్యులు ఎ.బాలకృష్ణరెడ్డి, జగనన్న యూత్ ఫోర్స్ అధ్యక్షులు లక్ష్మిప్రసాద్, జగనన్న సైన్యం అధ్యక్షుడు బాషా, పాటూరు వాసుదేవరెడ్డి, అప్సర్ అలీ, పోలి గంగిరెడ్డి, బి.మహేశ్వర్‌రెడ్డి, రెడ్డయ్య రెడ్డి, సుదాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా సోదరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**వీరబల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త**

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేడు సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో మల్లేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అలాగే 12 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆమె తెలిపారు.

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ అనంతపురం గంగమ్మతల్లి ఆలయం

లక్కిరెడ్డిపల్లి,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:

అనంతపురం గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది వేకువజామునుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు ప్రారంభమయ్యాయి.అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు.ఆలయ ఈఓ రవీంద్ర రాజు చైర్మన్ సామల నరసింహారెడ్డి లు భక్తులకు వసతి సౌకర్యాలును కల్పించారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు రెడ్డి శేఖర్ రామచంద్ర యాదవులు అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి



గాలివీడు,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:

ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఆయన ఆదివారం మండలంలోని చీమలచెరువు పల్లి పంచాయతీలోని నల్లగుండ్ల పల్లెలు పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనకబడి ఉన్నదని దీనికంతటికి కారణం ప్రభుత్వం అలంబించే విధానాలేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అవినీతి , అక్రమాలు పెరిగిపోయాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బిసి ఎస్సి ఎస్టి మైనార్టీల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని కానీ ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం వాటన్నిటిని రద్దు చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వం ఒకపక్క విద్యుత్ ఛార్జీలను పెంచుతూ మరొకపక్క నిత్యవసరాలు ధరలను పెంచడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించడంతోపాటు నెలకు 1500 రూపాయలు కుటుంబంలోని ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విందు ఉపాధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి టిడిపి నాయకులు నూర్ భాషా రామ్మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి నారాయణరెడ్డి చిన్ రెడ్డి రామాంజులు పాల్గొన్నారు.

## 18మంది కంటి రోగులకు ఆపరేషన్లు



రాయచోటి టౌన్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 18 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,యర్రావారిపాలెం,కేవీ పల్లి,కలకడ,కలికిరి,పెద్ద మండెం, గుర్రంకొండ,కదిరి,ఎన్.పి.కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 18 మందికి ఆపరేషన్లు చేశారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అలాగే కంటి ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారి వెంట ఉండే వారికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా,ఎంపీటీసీ రామచంద్రారెడ్డి,లయన్ రెడ్డప్పరెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలీ రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో ఉచిత పంపిణీకి సిద్ధంగా మొక్కలు



చిట్వేలి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త

ప్రస్తుత వర్షాభావం దృష్ట్యా చిట్వేలి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే ఔత్సాహికులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు ఔషద మొక్కలు సిద్ధంగా ఉన్నాయని చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటి బాధ్యులు గాడి ఇంతియాజ్ తెలిపారు. 2016లో మానవసేవే మాదవసేవ అన్న తలంపుతో ఏర్పాటు చేయబడ్డ సిహెచ్‌ఎస్ సంస్థ దాతల సహాయంతో అంచలంచెలుగా ఎదిగి ప్రమాద, వరద, అనారోగ్య బాధితులను ఆదుకునేదిశగా పలు విస్తృత కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కాగా మానవ మనుగడకు చెట్ల ఆవశ్యతకను గుర్తించి 2019లో 'గ్రీన్ చిట్వేల్' సాధించే దిశగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 3 వేల మొక్కలను పాఠశాలలు, కార్యాలయాలు, ప్రధానవీధులు పలుచోట్ల నాటి రక్షించిందన్నారు. నేడు వాటికింద ప్రజలు సేదతీరడం తృప్తినిస్తుందని అన్నారు. స్థానికంగా అనుంపల్లె ఫారెస్ట్ నర్సరీ వద్దనుంచి మొక్కలు సరఫరా లేనప్పటికి రాజంపేట పరిధిలోని బయోడైవర్సిటీ నుంచి ఔషద గుణాలు కలిగిన వేప, ఉసిరి, నేరేడు రకాలైన 300 మొక్కలను స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఉంచామన్నారు.రక్షణకు కావాల్సిన కంచెను, ఎరువులను కూడా సిహెచ్‌ఎస్ సంస్థ ద్వారా అంది స్తామని యువకులు ముందుకు రావాలని తిరిగి అనుంపల్లె వద్ద నర్సరీని అధికారులు పునరుద్ధరించాలని, ట్రీ కటింగ్ పేరుతో విద్యుత్తువారు చెట్ల కొమ్మలను కాక కొన్నిచోట్ల పూర్తి తొలగించడం బాద కలిగిస్తుందని, దీనిని అధికారులు గుర్తించాలని సిహెచ్‌ఎస్ సభ్యులు కందుల నరసింహులునాయుడు,శివారెడ్డి కోరారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని మాధవరంపోడు గ్రామానికి చెందిన వేడుక చంద్రయ్య(55) అనేవ్యక్తి రైలుకింద పడి మృతిచెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన కోడూరు పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య, పిల్లలున్నారు.

## రామరాజ్యంలా జగనన్న పాలన

ఎమెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లి,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న పాలన రామ రాజ్యంలా ఉందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం పాలెంగొల్లపల్లి గ్రామ పంచాయతీలోని మామి రెడ్డి గారి పల్లి, చిన్నపోతులు వాళ్ళ పల్లి, ఎగువపల్లి, గొల్లపల్లి, గ్రామాలలో గడపగడప కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఎం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు ముందుగా పాలెం గొల్లపల్లి గ్రామ ప్రజలు ఎంపీటీసీ నాయుడు ఆధ్వర్యంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి కి ఎం సుదర్శన్ రెడ్డికి వానసం చాలతో మేళతాళాలతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ ఎర్రం రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ శంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

-ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేల్ అర్బన్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకు అండగా ఉండేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాల పథకాలతో లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ,మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి అన్నారు, ఆదివారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని 14,వ వార్డులో వార్డు కౌన్సిలర్ హుస్సేన్ బి ఇంచార్జ్ సరిటాల మౌలాలి ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి పలువురు నాయకులకు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలందరూ ఘనస్వాగతం పలుకుతూ అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ ప్రభుత్వ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు, అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వంలో కులమతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి గడప వద్దకే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు వచ్చేలా ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు, నవరత్నాల పథకాలతో పాటు మరెన్నో పతకాలను అమ్మఒడి, వైఎస్ఆర్ పింఛన్ కానుక, చేయూత, ఆసరా, ఆరోగ్యశ్రీ, వాహన మిత్ర, విద్యా దీవెన, వసతి దీవేనతో పాటు పేదలందరికీ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవితాల్లో జగనన్న వెలుగులు నింపారన్నారు, ఈనెలలో అనేక వార్డులలో నూతనంగా పింఛన్లు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు, నిరుపేద ప్రజలకు వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని వారు తెలిపారు, అనంతరం ఒక్కొక్క కుటుంబానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఎంత లబ్ధి పొందిన్నారా అనేది ఒక్కొక్కరికి వివరించారు, అనంతరం వార్డులో సమస్యలను అడిగి తెలుసుకున్నారు వార్డులలో ఉన్నటువంటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో 17,వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, 23వ వార్డు కౌన్సిలర్ షేక్ కరీముల్లా, డాక్టర్ శీను 22,వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, సచివాలయం అడ్మిన్ కౌసర్జహా, వెల్ఫేర్ సెక్రటరీ నరసారెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ చిరంజీవి, మహిళా పోలీస్ మీనా, వీఆర్వో కేశవ తో పాటు పలువురు సచివాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది సుబ్బరాయుడు, నరసింహ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా మహ్మద్‌హుస్సేన్



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్.మహ్మద్‌హుస్సేన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంలో ఆయనను అపుస్మా సంఘ సభ్యులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సి రామచంద్రారెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా విద్యను చిన్నారులకు చెప్పడంలో మహ్మద్‌హుస్సేన్ ఎంతో చక్కటి పటిమను కనబరచారని ఈ సందర్భంగా ఆయనను ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించారని పాల్గొన్న ముఖ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విక్టరి స్కూల్ అధినేత నరసింహారెడ్డి, సిల్వర్‌బెల్స్ పాఠశాల అధినేత ఎంవి కుమార్, ఇఒ రాఘవరెడ్డి, పలువురు ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలతో విలవిలలాడుతున్న ప్రజలు

అంధకారంలో గ్రామీణ ప్రాంతాలు

మోతమోగిస్తున్న విద్యుత్ బిల్లులు



పీలేరు,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలో వేళాపాల లేకుండా విద్యుత్ కోతలుతో ప్రజలు విలవిల లాడుతున్నారని విద్యుత్ కోతలకు నిరసిస్తూ విద్యుత్ కార్యాలయం వద్ద తెదేపా శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం చింతపర్తి గ్రామంలో విద్యుత్ కార్యాలయం ఎదురుగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రిపూట విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ చార్జీలు ఏకంగా 8 సార్లు పెంచి మోత మోగిస్తున్నారని పాదయాత్రలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రైతులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులుకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చశారు. కోతలు ఆపి విద్యుత్ సరఫరా సక్రమంగా అందించాలని అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండపల్లి చిన్నసుబ్బారావుని సత్కరించిన ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ సభ్యులు



బద్వేల్ అర్బన్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:

కడప జిల్లా యోగివేమన యూనివర్సిటీ కౌన్సిల్ డైరెక్టర్ గా నియమితులైన కొండపల్లి చిన్న సుబ్బారావును ఆదివారం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మి, ఆర్యవైశ్య మహిళా మండలి జిల్లా జనరల్ సెక్రెటరీ దేవతి లక్ష్మీదేవి, తోపాటు పలువురు మహిళలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి వారి స్వగృహంలో సుబ్బారావు దంపతులను శాలువా గజ మాలలతో ఘనంగా సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి చింతకుంట ధనలక్ష్మి, దేవతి లలిత,తో పాటు పలువురు మహిళలు మాట్లాడుతూ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులుగా కొండపల్లి చిన్న సుబ్బారావు అమ్మవారిశాలను అన్ని విధాలుగా దాతల సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని యోగివేమన యూనివర్సిటీలో పేద విద్యార్థులకు అవకాశాలు కల్పించి కృచేయాలన్నారు, అనంతరం కొండపల్లి చిన్న సుబ్బారావు వారి సేవలను కొనియాడాలు, ఇటువంటి పదవులు భవిష్యత్తులో మరెన్నో రాష్ట్రస్థాయిలో పొందాలని ఆమె ఆకాంక్షించింది, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైడ్ ఎంప్లాయ్ చింతకుంట కృష్ణమూర్తి, ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, సముద్రాల పద్మావతి,సత్యవతి,డి, శిరీష,రాధ, జూటూరు పద్మ, కొండపల్లి లక్ష్మీకాంతమ్మ, నవ్యశ్రీ దర్శ నాగలక్ష్మి, గొంట్ల కుమారి, చిప్పగిరి వెంకట సుబ్బమ్మ,వరలక్ష్మి,వసుందర, కృష్ణవేణి,మల్లీశ్వరి,వి.దనమ్మ ,సుగుణ,లక్ష్మి నారాయణమ్మ,హైమావతి, అమ్మన్నమ్మ,యల్లనూరు పద్మ,తో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పోటీలను విజయవంతం చేయండి



వేంపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా సంస్కృతిని పెంపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టారని, దీనిని వేంపల్లె యువత స్ఫూర్తిగా తీసుకుని విజయవంతం చేయాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి కోరారు. ఆదివారం వేంపల్లెలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15ఏళ్లు నిండిన యువత కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, బ్యాటి మ్మంటన్ క్రీడలతో పాటు ఇతర సంప్రదాయ క్రీడలను కూడా మిలితం చేసి పోటీలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రతిఒక్కరు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ చూపి వేంపల్లె మండలానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. అలాగే తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల క్రీడాకారుల ఫిజికల్ డైరెక్టరు రాజశేఖర్ మాట్లాడుతూ అక్టోబరు 2 నుండి 8వ తేదీ వరకు గ్రామ, వార్డుస్థాయిల్లో, 10 నుండి 19వ తేదీ వరకు మండల స్థాయిల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పాఠశాల కమిటి ఛైర్మన్ గురుప్రసాద్, డిగ్రీ కళాశాల పీడీ తేజేంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇన్నోవా కారు డ్రైవర్ భీభత్సం

ఐదు బైకులు ధ్వంసం - ఒకరికి తీవ్ర గాయాలు



రాయచోటి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి బెంగళూరు మార్గం ఎజి గార్డెన్ సమీపంలో ఇన్నోవా కారు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడపడంతో శ్రీనివాస పురం దగ్గర రెప్ప పాటులో జరిగిన ప్రమాదంలో ఇదు బైక్ లు ద్వసం తో పాటు ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తి ని అంబులెన్స్ ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .మెరుగైన వైద్యం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు .స్థానికులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరు నుండి రాయచోటి వైపు వస్తున్న ఇన్నోవా కారు అతివేగంతో రావడం డ్రైవర్ నిద్రమత్తు వల్ల రెప్పపాటులో అంగళ్లు వైపు దుసుకు వచ్చిందన్నారు .వేగంతోడి కొట్టిన బైక్ లు ఒక్కొకటి ఒక్కోచోట చెల్లాచెదురుగా పడ్డయన్నారు .అదే సమయంలో రాజగోపాల్ రెడ్డి కంకర మిషన్ లో పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన అరవింద పాల్ తీవ్రంగా గాయపడ్డరన్నారు .అంత ప్రమాదం జరిగినప్పటికీ కుడా కారు డ్రైవర్ ఆపకుండా వేగంతో వెళ్ళడంతో ఎజి గార్డెన్ సమీపంలో టైరు పగలడంతో కారు అక్కడే ఆగిపోవడం జరిగింది .అక్కడ స్థానికులు అడ్డగించి డ్రైవర్ ను పోలీసులకు అప్పగించడం జరిగింది .అంగళ్లు దగ్గర ఎప్పుడు జనసంచారం వుండగా ఈ రోజు ఆదివారం కావడంతో జనసంచారం తక్కువగా ఉండడంతో పెద్ద ప్రమాదమే తప్పిందంటున్నారు స్థానికులు .ఇంతటి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ను పోలీసులకు తీసుకున్నారు ఏమైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిరుపేదలకు అన్నదానం



పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 03ప్రభాతవార్త:

మండలంలోని రామయ్యపల్లె ఎస్టీ కాలనీలోని నిరుపేదలకు ఆదివారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాటిమట్ల శ్యామల వర్థంతి సందర్భంగా కాలనీ వాసులకు అన్నదానం చేశామన్నారు. తల్లి జ్ఞాపకార్థం పేదలకు ఆకలి తీర్చిన ఆమె కూతురు జ్యోతికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాశ్రమం నిర్వాహకురాలు ముత్తుముల రామతులసి, సంస్థ ప్రతినిధులు పాపిజెన్ని శ్రీకాంత్‌రెడ్డి, మాచిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, చిన్నప్పరెడ్డి, ప్రసన్న, బొజ్జ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో పరవళ్లు తొక్కుతున్న కుందూ నది



దువ్వూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

శనివారం రాత్రి మండల పరిధిలోనూ, అటు నంద్యాల జిల్లాలోనూ భారీ వర్షాలు కురవడంతో కుందూ పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. రాజోలి వద్ద కుందూ నదిలో ఆదివారం ఉదయం 11690 క్యూసెక్కులతో ప్రవహిస్తుండగా సాయంత్రానికి 33వేల క్యూసెక్కులతో ప్రవహిస్తోందని కేసీ కాలువ అధికారులు తెలిపారు. ఈ ఏడాది మొట్టమొదటి సారిగా కుందూకు భారీ ప్రవాహంతో నీరు వచ్చిందని అధికారులు తెలిపారు. నంద్యాల, కోయిలకుంట్ల తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో కుందూ పరవళ్లు తొక్కుతోంది. మండల కేంద్రమైన దువ్వూరు, చుట్టుపక్కల గ్రామాల్లో 101.2 మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో దువ్వూరు, చింతకుంట చెరువుల్లోకి స్వల్పంగా నీరు చేరింది. రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కరీఫ్ సీజన్‌లో 101 మి.మీ వర్షపాతం నమోదు కావడంతో రైతులు ఉత్సాహంగా పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. అయితే కేసీ కాలువకు నీరు వచ్చే విషయంపై ఇంకా సందిగ్ధంలో ఉన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో రోజు రోజుకు నీటి మట్టం తగ్గిపోతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు రావాలంటే కర్ణాటకలో వర్షం రావాల్సి ఉంది. అక్కడ వర్షం లేకపోవడంతో శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిపోవడంతో కేసీ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ప్రస్తుతం నంద్యాల, కడపలో కురిసిన వర్షాలు నెల్లూరు, సోమశిల ప్రాజెక్టుకు మేలు జరుగుతుంది తప్ప కడప జిల్లాకు ప్రయోజనం లేదు. ఏది ఏమైనా ఎట్టకేలకు శనివారం రాత్రి భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు.

## కరవు రైతులగోడు పట్టించుకోని సీఎం



వేంపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :

వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు అవస్థలు పడుతోంటే, అలాంటి రైతులగోడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టించుకోకపోవడం శోచనీయమని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి చెప్పారు. వేంపల్లెలో ఆదివారం తెదేపా నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. వర్ధంతులకు, పుట్టినరోజులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రావడం, పోవడం తప్ప జిల్లాలోని రైతుల పరిస్థితులపై అధికారులు సమీక్షలు పెట్టకపోవడం దురదృష్టకరం అన్నారు. ముఖ్యమంత్రి ఇడుపులపాయకు చేపట్టే యాత్రకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. జగన్ చేపట్టే ఇడుపులపాయ యాత్ర పట్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. పంటలు సాగుచేసి వర్షాలు లేక నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విత్తనాలు కూడా వందశాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ జిల్లాకు వచ్చినా ప్రజలను కలవలేని పరిస్థితి నెలకొందన్నారు. 2018లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇలాగే కరవు ఛాయలు అలుముకుంటే ప్రివెంట్ ఆఫ్ సోయింగ్ కింద ప్రతి రైతుకు ఎకరాకు రూ.8500 ఇచ్చి రైతులను ఆదుకున్నారన్నారు. 25శాతం విస్తీర్ణం మాత్రమే రైతులు సాగుచేశారని చెప్పారు. కాబట్టి రైతులకు వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే మొత్తం ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లో 30శాతం ఇవ్వాలని ప్రధానమంత్రి సఫల్ బీమా నిబంధనలు ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా నిబంధనల ప్రకారం ఎకరాకు ప్రతి రైతుకు రూ.9500 ఇవ్వాలన్నారు. ఇప్పటికీ వైకాపా ప్రభుత్వం ఏ ఇన్సూరెన్సు కంపెనీని ఎంపిక చేసింది, ఏయే పంటలు వాతావరణ బీమా కింద ఉన్నాయి, ఏయే పంటలు ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద ఉన్నాయో రైతులకు తెలపాలని కోరారు. కడప జిల్లాను కరవు జిల్లాగా ప్రకటిస్తారని ఎంతో ఆశగా ఉన్న రైతులకు సీఎం నిరాశ పరిచి వెళ్లారన్నారు.కార్యక్రమంలో మైనార్టి నాయకులు ఎస్ఎస్ దర్బార్, నందిపల్లె రామగంగిరెడ్డి, ఆర్.వి.రమేష్, పాములూరు చంటి, డి.వి.సుబ్బారెడ్డి, మల్లంగి పాపిరెడ్డి, పి.చెంద్రాయుడు, పోతిరెడ్డి శివ, మడకా శ్రీనివాసులు, నామ వేమకుమార్, గోగుల మారుతి, నందిపల్లె, శ్రీరామ్‌రెడ్డి, టైర్ల మాబు, మొదలగు పాల్గొన్నారు.

## భారీగా వైకాపా నుంచి టీడీపీలోకి వలసలు

చక్రాయపేట, సెప్టెంబర్ 03ప్రభాతవార్త:

మండలంలోని కుప్పంగ్రామం, బుర్జుపల్లి నుండి పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బి.టెక్. రవి), చక్రాయపటే మండల ఇన్‌ఛార్జ్ తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటి కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. పంచాయతీలోని బురుజుపల్లిలో ఉండే వైఎస్సార్‌సిపి నాయకులు బంధలకుంట నాగేశ్వర్‌రెడ్డితో పాటు 20 కుటుంబాల సభ్యులు 50 మందికి పైగా వైకాపా కార్యకర్తలు, మండల కన్వీనర్ తాళ్లపల్లి మహేశ్వరరెడ్డి అధ్యక్షతన, పులివెందుల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పసుపు కండువా కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం గ్రామంలో తెలుగుదేశం నాయకులు యోగేశ్వర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, నరసింహులు, శేఖర్, శ్రీరామ్‌రెడ్డి, , మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు వైసిపిలో చేరిక



లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 03ప్రభాతవార్త:

మండలంలోని పాలెం గొల్లపల్లెలో టిడిపి ని వీడి 20 కుటుంబాలు ఆదివారం శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సిపి లో చేరారు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి వైసీపీ పార్టీలోకి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి తో రాయచోటి జిల్లా కేంద్రం కావడం, నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందుచుండడం హర్షదాయకమన్నారు.టిడిపిని వీడి వైఎస్ఆర్సిపి చేరిన వారిలో బోకసం వెంకటాద్రి నాయుడు, బి శేఖర్ నాయుడు, బి నడిపి రెడ్డెన్న, బి మల్లేష్ నాయుడు, బి నరసింహులు నాయుడు, బి నాగరాజా, రామాంజులు నాయుడు, కోదండ సభాపతి నాయుడు, మల్లికార్జున్ నాయుడు, గుండు, అంజి, దొరస్వామి నాయుడు, తదితర 20 కుటుంబాల వారు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, మాజీ ఎంపిపి అంపా బత్తిన రెడ్డెయ్య, సర్పంచ్ వెంకట రమణ, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య యాదవ్, ఎంపిటిసి కోదండ శ్రీలత శంకర్ నాయుడు, వెంకటాద్రి నాయుడు , కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, వాట్సప్ చైర్మన్ నాగముని, వైఎస్ఆర్సిపి నాయకులు మోహన్ రెడ్డి, బాబు రెడ్డి పాల్గొన్నారు.